అర్హులందరికీ మత్స్యకార భరోసా

విశాలాంధ్ర-కవిటి : అర్హులైన ప్రతీ మత్స్యకారుడుకి మత్స్యకార భరోసా అందుతుందని మత్స్యశాఖ డెప్యూటీ డైరెక్టర్ పి.శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని ఇద్దివానిపాలెం, చిన్నకర్రివాని పాలెం, కపాసుకుద్ది గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేట నిషేదంను పక్కాగా అమలు చేయాలని, ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మత్స్యకార భరోసాకు అర్హులైవారి ఆధార్, బోటు వివరాలు, మత్స్యకారధ్రు వీకరణ పత్రాలు పరిశీలించి వారిని జాబితాలో నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిఓ కె.రవి కుమార్, విఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ బైక్ ర్యాలీ...

విశాలాంధ్ర-కొత్తూరు : పాతపట్నం వైసిపి అభ్యర్థి ఎంఎల్ఏ రెడ్డి శాంతి విజయం కోసం ఆపార్టీ కొత్తూరు మండల నాయకులు శుక్రవారం దాశరథి పురం నుండి బమ్మిడి గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. వైసిపి శ్రేణులు పెద్ద యెత్తున బైక్లతో ర్యాలీలో నినాదాలు చేశారు. సంక్షేమ పథకాలతో కూడిన ఫ్లకార్డులు బైక్లకు తగిలించి ముందుకు సాగరు మండలస్థాయి వైసిపి నాయకులు పి.ఎ.సిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, కలమట రమేష్, వైసిపి నాయకులు పి.సాధుబాబు, వై.ధర్మా రావు, గార రాజులునాయుడు, కుంచడా వెంకటరమణ తదితరులు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సుకు దరఖాస్తుల స్వీకరణ

అసిస్టెంట్ డైరెక్టర్ సి.హెచ్ సాయి ప్రసాద్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ డిప్లోమా కోర్సులో చేరేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా హ్యాండ్లూమ్ టెక్నాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ సి.హెచ్ సాయి ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు జూన్ 1వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు అభ్యర్థులు (డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఐఐహెచ్టీవీజీఆర్.కాం) వెబ్సైట్, 93999 36872, 98661 69908 ఫోన్ నుంబర్లకు సంప్రదించగలరు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర-మందస : మండలంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి చెందాడు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మందస గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు అంకరబోయిన షన్ముఖరావు (44) గురువారం సాయంత్రం పలాస నుంచి మందస వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం నుంచి జారిపడి గాయలపాలయ్యాడు. క్షతగాత్రుడును వైద్యం నిమిత్తం హరిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో వైద్యం నిమిత్తం శ్రీకాకుళం తరలించారు. తలకు గాయలవ్వడంతో షన్ముఖరావు పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. మందస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. షన్ముఖరావు పలాస మండలం శాసనం ఎంపియుపి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

340 ఈవిఎం సెట్లు సిద్ధం

విశాలాంధ్ర-పలాస : ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలో భాగంగా అధికారులు ఈవిఎం సెట్లను సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. శుక్రవారం పలాస ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి భరత్నాయిక్ పర్యవేక్షణలో పోటీ చేసే అభ్యర్థుల నాయకుల సమక్షంలో ఈవిఎంలను పరిశీలించారు. ఈవిఎంలు పని చేస్తున్నాయా లేదా ఎటువంటి ఇబ్బందులున్నాయా లేవా? పరిశీలించి అసెంబ్లీ ఎన్నికలకు ఈవిఎంలు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పలాస నియోజకవర్గం పరిధిలో 284 పోలింగ్ కేంద్రాలుండగా 340 ఈవిఎం సెట్లను సిద్ధం చేశామన్నారు. అందుకు 37 సెక్టార్ అధికారులతో ఈవిఎంలను పరిశీలించడం జరిగిందన్నారు. ఆయనతో పాటు తహశీల్దార్ ఎస్-ఎస్విఎస్ నాయుడు, అధికారులు ఉన్నారు.

మహిళాభివృద్ధే రాష్ట్రాభివృద్ధి

టిడిపి మహిళా నాయకురాలు ప్రమీల

విశాలాంధ్ర-ఆమదాలవలస: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టిడిపి జిల్లా మహిళా నాయకురాలు, మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. శుక్రవారం 13వ వార్డు తమ్మినేని విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను వివరించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళాభ్యుదయం కోసం చంద్రబాబు నాయుడు అందించిన పథకాలతో రాష్ట్ర ప్రగతి పథంలో నడుస్తుందని వివరించారు. బస్సు ప్రయాణం ప్రతి స్త్రీకు నెలకు 15 వందల రూపాయలు అందించినట్లు వివరించారు. అంతేకా కుండా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నట్లు తెలి పారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎన్డీఏ ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించినట్లు వివరించారు. మే 13న జరిగే ఎన్నికలలో ఎన్డీఏ అభ్యర్థి కూన రవికుమార్ కు మద్దతు అందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని గీత, కాణితి విజయలక్ష్మి, సునీత, రెడ్డి గౌరీ, మాధవి, సుప్రియ, గోవిందరావు, మార్కండేయు లు, ఆంజనేయులు నాగేశ్వరరావు, శిల్లా వెంకట గురునాథ్, ఫేక్ మాలిక్, తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమ రాజ్యాన్నే ప్రజలు కోరుకుంటున్నారు

పలాస వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అప్పలరాజు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ రాజ్యానికి కొత్త పుంతలు తొక్కించిన ఘనత వహించిందని, ప్రజలు జగనన్న సంక్షేమ రాజ్యాన్ని మళ్లీ కోరుకుంటున్నారని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం మండలం సుంకర జగన్నాధపురం, కొత్తపేట, ఉద్దానం రామకృష్ణాపురం, పాతటెక్కలి, లింగాలవలసలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు, కార్యకర్తలు ఊరేగింపుగా గ్రామాల్లోకి తీసుకొచ్చి స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్లి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతటి సంక్షేమం గతంలో ఎప్పుడైనా చూసారా వైసీపీ మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చి ఈ రోజు ధైర్యంగా ఓటు అడగడానికి మీ ముందుకు వచ్చాను ఆశీర్వదించాలని కోరారు. వైసీపీ మాత్రమే మేనిఫెస్టోను ఒక భగవద్గీత, బైబిల్, ఖురాన్ గా భావించి ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేరుస్తుందన్నారు. మాట మీద ఎప్పుడూ నిలబడని వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఇక టీడీపీ మేనిఫెస్టోకు ఏమి విలువ ఉంటుందని అన్నారు. పొరుగు మేనిఫెస్టోలతో చంద్రబాబు కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. అమలు కాని హామీలు ఇచ్చి ఎలాగైనా అధికారంలోకి రావాలనేది చంద్రబాబు చూస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి అటువంటి వారిని ఓడించాలని కోరారు. ఇప్పుడు అందుతున్న సంక్షేమం జగనన్న మళ్లీ అధికారంలోకి వస్తేనే కొనసాగుతాయని అన్నారు. తనకు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, హనుమంతు వెంకటరావు దొర, ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, సర్పంచ్లు అంబటి శ్రీను, చింత హేమారావు, టి.సుశీల, దున్న బాలరాజు, అట్టాడ గోపి, కర్ని శ్రీను, చింత రాజు, కోఅప్సన్ సభ్యుడు మరడ భాస్కరరావు, కొర్రాయి గోపి, జల్లు ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

మనసులో ఉన్న దేశంపార్టీ అభిమానాన్ని చెరపలేరు : ప్రచార సభలో అచ్చెంనాయుడు

విశాలాంధ్ర-నందిగాం : తాను మంత్రిగా ఉన్నప్పుడు రహదారులు అభివృద్ధికై వేసిన శిలాఫలకాలు అయితే కూల్చేశారు గాని ప్రజల మనసుల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ అభిమానాన్ని, సైకిల్ గుర్తును చెరిపే వేయలేరని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రస్తుత తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కింజరాపు అచ్చెన్నయుడు అన్నారు. శుక్రవారం నందిగామ మండలంలో పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను రహదారుల అభివృద్ధికై నిధులు రప్పించానని నిధులతో శిలాఫలకాలు వేసిన తర్వాత ప్రభుత్వం మారిందని అయినా తరవాత అధికారంలో ఉన్న నాయుకులు రహదారి పనులు పూర్తి చేయలేదని రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో రహదారులతోపాటు అన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతానని ఆయన చెప్పారు. అలాగే కేంద్ర ప్రభుత్వం 95% రాష్ట్ర ప్రభుత్వం ఐదు శాతం శాతం నిధులతో ఇంటింటికి త్రాగునీటి కుళాయిలు పథకాన్ని పూర్తి చేయకుండా, రహదారుల మద్య వాకిళ్లలో త్రవ్వేసి ఉంచేసారని దీనివలన ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అలాగే మహాకూటమి ప్రభుత్వం తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలు త్వరలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తాయని, తను అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోలో ఉన్న కార్యక్రమాలను తప్పకుండా ప్రజలకు అందేటట్లు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటున్న వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-రణస్థలం: మండలం తెప్పలవలస పంచాయతీలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్, విజయనగరం ఎంపీ బెల్లాన్ చంద్రశేఖర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొని వారి యోగక్షేమాలు తెలుసుకొని, వారికి అందుతున్న సంక్షేమ పథకాలు అడిగి తెలుసుకొని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గం ప్రత్యేక పరిశీలకులు, కార్పొరేషన్ చైర్మన్, ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ చైర్మన్, ఎచ్చెర్ల నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పీటీసీ లు,వైస్ ఎంపీపీ లు, మండల పార్టీ అధ్యక్షులు, జే.సి.యస్ ఇంచార్జి లు, బూత్ కమిటీ కన్వీనర్లు, పీఏసీఎస్ చైర్మన్లు, మహిళా అధ్యక్షురాల్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్, తెప్పలవలస పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ, తెప్పలవలస పంచాయతీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, పంచాయతీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సోషల్ మీడియా సైనికులు తదితరులు పాల్గొన్నారు.

10వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-పలాస : పలాస కంచరవీధికి చెందిన మాధవ పాత్రో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మంకినమ్మ టైల్స్, మార్బుల్స్ యూనియన్ సభ్యులు శుక్రవారం మృతుని కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మా సహాయం నిరంతరం ఉంటుందని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని కుటుంబసభ్యులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మార్పు ఆత్మారావు, కెషీర్, ఎం.గణపతి, ఎం.శ్రీరాములు, జి.పురుషోత్తంలు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలన రాష్ట్రానికి ఎంతో అవసరం

ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి : అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలంటే చంద్రబాబు పాలన రాష్ట్రానికి ఎంత అవసరమని ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలో నికే కొత్తూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ స్థానిక జనసేన ఇచ్ఛాపురం నియోజకవర్గం ఇన్చార్జ్ దాసరి రాజు, బిజెపి కన్వీనర్ నిర్మలారెడ్డి, కూటమి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. చంద్రన్న అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళుగా ముందుకు వెళ్ళనున్నారని తెలిపారు.బాధ్యత కలిగిన పౌరులుగా రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందని, రానున్న ఎన్నికల్లో కూటమిని గెలిపించుకుని బాధ్యతను నెరవేర్చుకోవాలన్నారు. కూటమి ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి బెందాళం అశోక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్కారు పథకాలు లబ్ధి పొందితే ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

విశాలాంధ్ర-పొందూరు: జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేదవాడికీ అండగా, ఇంటింటా పథకాలు అందించారు. సర్కారు సేవలో లబ్ధి పొందిన వారుగా జగనన్న రుణం తీర్చుకోడానికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ్మినేని సీతారాం కు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పొందూరు వైసిపి నేతలు రాంబిల్లి నాగరాజుతో కూడిన బృందం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయుడు వీధి, నల్లి వారు వీధి, కచేరి వీధి, శ్రీశైన వాడల్లోవిస్తృతంగా పర్యటించారు.సేవ చేసే వారి రుణం తీర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఫ్యాను గుర్తుకే ఓటేయాలనిప్రాధేయపడ్డారు.జగనన్న అందించే పథకాలే వైసీపీ విజయానికి సోఫానాలనివారన్నారు. ప్రజలందరూ అండగా నిలిస్తే మరిన్ని పథకాలు పేదలకు అందించి పేదరికం లేని రాజ్య స్థాపన చేస్తామని హామీ నిచ్చారు. ప్రతి ఇంటిలో అమ్మఒడి, ఫీజు రేహంబరేషన్, నిరుపేదలకు నిలువ నీడ కల్పించాలన్న సంకల్పంతోప్రతి పేదవాడికి స్వగృహం, రైతు రుణమాఫీ,ప్రతి ఇంటికి త్రాగునీరు కల్పనా,అవ్వ తాతలకు ఆనందం కల్పించే విధంగా వృద్ధాప్య పింఛన్, రైతు భరోసావంటి ఎన్నెన్నో పథకాలు అందించే భారతదేశంలో ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి రుణం తీర్చుకునే రోజు ఆసన్నమైందని అందుకు మీదైన శైలిలో మీపవిత్రమైన ఓటునుఫ్యాన్ గుర్తుకే వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి రామకృష్ణ, రాంబిల్లి అప్పారావు, రాగోలు సుధాకర్, రాంబిల్లి శ్రీనివాసరావు, అనకాపల్లి చిన్నారావు, టొంపల రామారావుతోపాటు వైసీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైకాపా నాయకులు

కండువాలతో ఆహ్వానించిన అచ్చన్నాయుడు.

విశాలాంధ్ర-సంతబొమ్మాలి : సంతబొమ్మాలి మండలంలో గల పలు గ్రామాల నుంచి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే, కింజరాపు అచ్చెన్నయుడు ఆధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. చేరిన వారికి ఎమ్మెల్యే అచ్చెంనాయుడు తెలుగుదేశం కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల కేంద్రమైన సంతబొమ్మాలి నుంచి మత్స్యకారులు, తెలుగుదేశం పార్టీలో చేరగా, ఇజ్జివరం, నౌపడ, భావనపాడు, ఉమిలాడ, ఎస్ బి కొత్తూరు పంచాయతీ లు నుంచి పలువురు వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరితో పాటు స్థానిక నాయకులు ఉన్నారు.

పరిశోధనా రంగం బలోపేతంపై డా.బిఆర్ ఏయూ ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డా.బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీలో బోధనతో పాటు పరిశోధనా రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని తెలిపారు. పరిశోధనా రంగంలో డా.బిఆర్ఏయూ కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేందుకు ప్రణాళికులు రూపొందిస్తున్నామన్నారు. త్వరలో నూతనంగా వర్శిటీ ప్రారంభించనున్న 'ఎ మల్టీ డిసిప్లినరీ ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ డా.బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీ' జర్నల్పై శుక్రవారం తన ఛాంబర్లో సంబంధిత సభ్యులతో ప్రాథమిక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్ట్స్, సైన్స్, ఇంజినీరింగ్, లా తదితర రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా నాణ్యతాయుతమైన పరిశోధన పత్రాలను స్వీకరించి ప్రతీ మూడు నెలలకు ఈ జర్నల్ను యూనివర్శిటీ అధికారికంగా ప్రచురించనుందని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా వర్శిటీలో ప్రత్యేక 'రీసెర్చ్ ఫోరం'ను ఏర్పాటు చేయనున్నట్లు, ఈ ఫోరమ్ ద్వారా ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులను ఆహ్వానించి ఉపన్యాసాలు, ప్రసంగాల కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వీసీ తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం నూతన భవనంలో ప్రత్యేకంగా ఛాంబరులు కేటాయించనున్నట్లు తెలిపారు. డా.బిఆర్ఏయూలో పరిశోధనను మరింతగా విస్తరించేందుకుగాను ఆయా విభాగాల్లోని అధ్యాపకులకు రీసెర్చ్గైడ్లుగా, కో-గైడ్లుగా గుర్తించేందుకు నియమనిబంధనలు పరిశీలిస్తున్నట్లు వీసీ ఆచార్య కెఆర్ రజని తెలియజేశారు. ఈ సమావేశంలో రీసెర్చ్ జర్నల్ సభ్యులు డా.ఎన్.సంతోష్ రంగనాథ్, డా.కె.శ్రీనువాసరావు, డా.జి.రామకృష్ణ, డా.జి.ఎల్.వి.ప్రసాదరావులు పాల్గొన్నారు.

న్యాయమైన పాలన అందాలంటే టార్చ్లైట్పై ఓటు వేయండి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ప్రజలకు న్యాయం జరగాలంటే, న్యాయమైన పాలన అందాలంటే టార్చ్లైట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టెక్కలి నియోజకవర్గ జైభారత్ నేషనల్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బైపల్లి పరామేశ్వరరావు ఓటర్లును కోరారు. శుక్రవారం మండలం లఖందిడ్డి, గంగరాం, కోటబొమ్మాళి, కొత్తపేటతో పాలు 20 గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోకి వెళ్ళి జైభారత్ నేషనల్ పార్టీ అధినేత సిబిసిఐడి మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ ఐపీఎస్ అధికారి కోసం వివరించారు. జాబ్ చేస్తున్నపుడు ప్రభుత్వాలకు ఎంతో నీతివంతమైన చట్టపరమైన పని చేశారని, ఇప్పుడు పార్టీ తరుపున మాలాంటి విద్యావంతులకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారని ఆయన తెలిపారు. మీ రందరూ మాలాంటి విద్యావంతులకు మనసారా దీవించి టార్చ్లైట్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు, యువకులు, జైభారత్ నేషనల్ పార్టీ యువసేన పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకే మీ ఓటు : రెడ్డి శాంతి

విశాలాంధ్ర-హిరమండలం : ఫ్యాన్ గుర్తుకే ప్రతీ ఒక్కరూ ఓటు వేసి మళ్ళీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్య మంత్రిని చేసి రాష్ట్ర అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పాటుపడాలని పాతపట్నం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి కోరారు. శుక్రవారం మండలం లోని సత్య. జగన్నాధపురం, చవితి సీది, పింద్రువాడ కోలనీ, మహలక్ష్మీపురం కోలనీ, కొత్తగూడ హిరమండలం మండలం లోని పురం చవితి సీది, పింద్రువాడ కోలనీ, మహలక్ష్మీపురం కోలనీ, కొత్తగూడ భగీరథిపురం కోలనీ తదితరగ్రామాల ఉపాధి హామీ క్షేత్రముల నందు, నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ అభ్యర్థి రెడ్డి శాంతి పర్యటించి ఉపాధి హామీ వేతన దారులను కలిసి జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్.గుర్తు పై ఓటువేసి రెడ్డి శాంతి అను నన్ను మరో సారి ఎంఎల్ఏగా, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రెడ్డి శాంతి కోరారు. ఉపాధి హామీ వేతనదారులు తోపాతపట్నం నియోజకవర్గ. వైఎస్ఆర్సీపీ అభ్యర్థి రెడ్డి శాంతి పర్యటించి ఉపాధి హామీ వేతన దారులను కలిసి జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తు పై ఓటువేసి రెడ్డి శాంతి అను నన్నుమరో సారి ఎంఎల్ఏగా, శ్రీకాకుళం వైసీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

టీడీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర-పలాస : పలాస టీడీపీ కార్యాలయంలో శుక్రవారం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరీషా సమక్షంలో మందస మండలం కిల్లోయి, సింకళ్లపుట్టుగ గ్రామాల నుంచి వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. వారికి శిరీషా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి వసంతిస్వామి, బి.ఉమాపతి, బి.తాతారావు, ఎం.తాతారావులు పాల్గొన్నారు.

ఇంటింటా సాయిరాజ్ ప్రచారం

విశాలాంధ్ర-సోంపేట... మేజర్ పంచాయతీ మొగలికొత్తూరులో శుక్రవారం స్థానిక ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసుతో కలిసి మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, వైసీపీ అభ్యర్థి పిరియా విజయ తరపున ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మొగలికొత్తూరులోని మహిళలను కలిసి ముఖ్యమంత్రిగా జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రస్తుత సంక్షేమ పథకాలు ఆగిపోకుండా నిరంతరం కొనసాగాలంటే జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. అందుకోసం ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, పొడుగు కామేష్, పొందూరు సిరమయ్య, సింహచలం, తోట ఢిల్లీ, ఎంపీటీసీ, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **APPALARAJU SEEDIRI**

Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of Election: **GENERAL ELECTIONS HOP/APLA – 2024**

Name of Constituency: **02 - PALASA ASSEMBLY CONSTITUENCY**

I, **APPALARAJU SEEDIRI :** (name of candidate), a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No	Pending Criminal Cases		Details about cases of conviction for criminal offences		
	Name of Court	Case No. and Status of case	Section(s) acts concerned and brief description of offence(s)	Name of court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	Not Applicable	33/2018 of Kasibugga PS -Pending-	143, 283, 341, 149 IPC	Not applicable	Doki Hareesh Issue Not Applicable
2	Not Applicable	133/2020 of Meliaputti -Pending-	188, 271, IPC	Not applicable Not applicable	Epidemic disease Act (Covid-19)
3	Not Applicable	115/2020 of RPF/Palasa -Pending-	145(b), 147, Railway Act	Not applicable Not applicable	Mob Trespassing Railway premise Not applicable

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note: **(i) Details should be given separately for each case in separate rows.**

(ii) The matter in newspapers should be in font size of at least 12.

APPALARAJU SEEDIRI

YSRCP CONTESTING CANDIDATE,

NO.02, PALASA ASSEMBLY CONSTITUENCY

అధికారుల గైర్హాజరు పై ఎంపీపీ ఆగ్రహం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండల సర్వసభ్య సమావేశానికి అధికారుల గైర్హాజరు పై ఎంపీపీ ఉప్పరపెల్లి నీలవేణి ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ తిరుమలరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సమావేశానికి అధికారులు హాజరుకకపోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఇక ముందు అధికారులు గైర్హాజరు అయితే కఠిన చర్తలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు హాజరు కాకుంటే ప్రజా సమస్యలపై సభ్యులు అడిగే ప్రశ్నలు కు ఎవరు సమాధానం చెబుతుతారని ఆమే అవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తిరుమల రావు మాట్లాడుతూ సమావేశానికి గైర్హాజర్యన అధికారులకు నోటీసులు జారీచేస్తామని అన్నారు. కాగా ఎన్నికల నియమావళి అమలలో ఉన్నందున ఎలాంటి చర్చ లేకుండా సమావేశం ముగిసింది.ఈ సమావేశంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపెల్లి ఉదయ్ కుమార్, వైస్ ఎంపీపీ వంక రాజు,మండల విప్ గుణ పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి...మరింత అభివృద్ధి చేస్తాం...

- రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

- గార మండలంలో విస్తృత రీతిలో ప్రచారం

విశాలాంధ్ర-గార: మండలంలోని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు విస్తృతరీతిలో ప్రచారం నిర్వహించారు. లింగాల వలస, రామచంద్రాపు రం, బలరాపురం గ్రామాలలో ప్రజలతో మమేకం అయ్యారు. పథకాల ప్రధానోద్దేశాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.."గడిచిన ఐదేళ్లలో ఈ ప్రభుత్వం ఎలా పని చేసింది ? ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల వల్ల మేలు జరిగిందా ? కుటుంబాలకు నష్టం జరిగిందా ? మీకు మీరుగా అంచనా వేయాల్సిన సమయం ఇది. నష్టం జరిగిందా కొత్త వాళ్లను తీసుకుని రావాలి. ఈ ప్రభుత్వం వల్ల హాయిగా జీవించాం అని భావిస్తే..మళ్లీ ఈ ప్రభుత్వాన్ని కొనసాగించాలి. అది కదా ! విజ్ఞత అంటే. మన ముందర ఇద్దరు ఉన్నారు. ఒకతను మాట ఇచ్చి తప్పినవాడు. మరొకతను మాట ఇచ్చి నిలబెట్టుకున్నవాడు. ఈ ఇద్దరిలో ఎవరు కావాలో ఎవరు రావాలో మీరే తేల్చుకోండి. రైతు రుణాలు,డ్వాక్రా రుణాలు నేను తీరుస్తా అని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి రాగానే ఆ ఊసే మరిచిపోయారు. ఇందుకు పూర్తి విరుద్ధంగా ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసే టైం లో ఏం చెప్పారో వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, మ్యానిఫెస్టోను భగవద్గీత మాదిరి నమ్ముకుని అమలు చేసింది జగన్. ఈ ఇద్దరిలో ఎవరు గొప్ప అన్నది మీరే తేల్చుకోవాలి. మాట తప్పిన వాళ్లను ఏమంటారు మన నిత్య జీవితంలో దొంగ అంటాము. దొంగ మాటల బాబును మళ్లీ నమ్మకండి. జాబు రావాలంటే బాబు రావాలి అని అన్నారు. ఇరవై లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పారు. బాబు వచ్చాడు కానీ జాబు రాలేదు నిరుద్యోగ భృతి రాలేదు. ఐదేళ్లలో ఏ ఒక్కరికీ ఉద్యోగం వచ్చిన పాపాన పోలేదు. కానీ జగన్ ఇందుకు పూర్తి విరుద్ధంగా డ్వాక్రా సంఘాల రుణాలు నాలుగు విడతలతో చెల్లించారు. మాటకు నిలబడి అప్పులు తీర్చారు. రైతాంగానికి పదమూడు వేల ఐదు వందల రూపాయలు ఐదేళ్లు వేశారు. రైతు భరోసా కింద సాయం అందించారు. ఇవన్నీ ఎవరి మంచి హృదయం వల్ల వస్తున్నాయో మీరు గుర్తించాలి. మీ బడి మీ ఆర్బీకే సెంటర్ మీ హెల్త్ సెంటర్ అన్నీ అన్నీ చూడండి. ఇవన్నీ ఎవరి వల్ల సాధ్యం అవుతున్నాయో మీరు గమనించాలి. అలానే అమ్మ ఒడి కింద పదిహేను వేలు రూపాయలు ఈ ఐదేళ్లు వేశాంజ. పేదల పిల్లలు కూడా పెరిగి పెద్దవాళ్లై మంచి స్థితికి చేరాలన్న కోరిక. అందుకే సిలబస్ లో మార్పులు.. ఆధునిక సాంకేతికతను అందుకునే విధంగా బడులను తీర్చిదిద్దాం. ఇన్నేళ్లలో చంద్రబాబు చేసిందేంటి ? అతను ధనవంతుల మనిషి. వ్యాపారస్తుడు. బీద ప్రజల తాలుకా కన్నీరు తుడవాలి అన్న బాధ్యత లేని నాయకుడు. అలానే కరోనా సమయంలో తొమ్మిది నెలలు మీకు నిరంతరాయంగా సరకులు అందించిన ప్రభుత్వం ఇది. ఇవన్నీ మీకు జ్ఞాపకం లేదా ? అని అడుగుతున్నాను. ఆపదలో మనకు ఎవరు తోడున్నారు అన్నది మీరు గుర్తించాలి. దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను దాటుకుని మన రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సూచీల్లో ముందుంది. జీఎస్డీపీ కానీ,పెర్ క్యాపిటా ఇన్కం కానీ,క్యాపిటల్ ఇన్వెస్టిమెంట్ కానీ, ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్టిమెంట్స్ కానీ ఇవన్నీ కూడా చంద్రబాబు హయాంలో కన్నా మెరుగ్గా ఉన్నాయి. రెండు లక్షల 75 వేల కోట్ల రూపాయలు మీ అకౌంట్లకు ట్రాన్స్ఫర్ చేశాం. మీరు పథకాలు అందుకోవడంలో ఏ రోజుయినా లంచం ఇచ్చారా అని అడిగాం మిమ్మల్ని. లేదనే చెప్పారు. 45 నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న మహిళలకు చేయూత పథకం ద్వారా ఐదేళ్లలో 75 రూపాయలు అందించాం. మళ్లీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరో 75 వేల రూపాయలు ఇచ్చేందుకు నిర్ణయం చేశాం. తల్లీ,తండ్రీ స్థానే కన్నవారిలా ఈ ప్రభుత్వం మీకు (ఆడబిడ్డలకు) అందించే పథకమే చేయూత. మీ పిల్లలను చదివించేందుకు మీకు సహకరించే పథకమే అమ్మ ఒడి. మీ డ్వాక్రా రుణాలు తీర్చి,రుణ విముక్తం చేసే పథకమే ఆసరా. రైతన్నలకు అండగా నిలిచి పెట్టుబడి సాయం అందించే పథకమే రైతు భరోసా. ఇలా చెప్పుకుంటూ పోతే 30కి పైగా పథకాలు మీ అందరికీ మేలు చేకూర్చి ఉన్నాయి. రామచంద్రాపురంలో ఇప్పటికే 67 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చాం. ఇంకా ఇవాల్సి ఉంది. రానున్న కాలంలో మిగతా అర్హులకు ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నాం. మరోసారి మమ్మల్ని ఆశీర్వదించండి..అని మంత్రి ధర్మాన పేర్కొన్నారు.

కోత ఆధ్వర్యంలో పలు కుటుంబాలు జనసేనలో చేరిక

విశాలాంధ్ర -మెళియాపుట్టి: మండలం పెద్దమడి గిరిజన గ్రామానికి చెందిన 50 కుటుంబాలు శనివారం జనసేన నాయకులు, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోత పూర్ణ చంద్రరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. వీరికి కండువాలు వేసి పార్టీలోకి కోత ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు, ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడుల గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సవర కిరణ్ కుమార్, కంచరాన సాయికుమార్, జిల్లా కార్యదర్శి కూరాకుల యాదవ్ , నరసన్నపేట కాపు సంక్షేమ మాజీ డైరెక్టర్ రంజిత్ కుమార్ లు పాల్గొన్నారు.

మత్స్యకారులకు వైసీపీ మోసం చేసింది

టీడీపీ అభ్యర్థి గౌతు శిరీష

వజ్రపుకొత్తూరు- వజ్రపుకొత్తూరు: వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పదవీ కాలంలో మోసం చేసిందని టీడీపీ, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి గౌతు శిరీష అన్నారు. శుక్రవారం హుకుంపేట, పూడి జగన్నాథపురం, కంబాలరాయుడుపేట, ఉద్దానం గోపినాథపురం లో టీడీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. గ్రామాల్లో టీడీపీ ర్యాలీకి ఘన స్వాగతం లభించింది. అడు గడుగునా మహిళలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మత్స్యకారులకు మంచి జరుగుతుంది అన్నారు. ఒక్క ఛాన్స్ తో అధికారంలోకి వచ్చిన వైసీపీ రాష్ట్ర ప్రగతిని అధోగతి పాలు చేసింది అన్నారు. అరాచక పాలనకు చరమగీతం పాడడానికి సహకరించాలని కోరారు. పింఛన్ల పంపిణీ గందరగోళం చేసి వృద్ధులు, వికలాంగులకు వైసీపీ ప్రభుత్వం నరకం చూపిస్తుంది అన్నారు. వైసీపీకి వారి ఉసురు తప్పక తగులుతుంది అన్నారు. టీడీపీ పాలనలో అందరికీ న్యాయం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు సూరాడ మోహనరావు, మాజీ ఎంపీపీ జి, వసంతస్వామి, క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు పుచ్చ ఈశ్వరరావు, కణితి సురేష్, పి. సాంబమూర్తి, మహిళా అధ్యక్షురాలు పుచ్చ శోభారాణి, బి. శశిభూషణ్, దువ్వాడ లక్ష్మీభార్గవి, తిమ్మల కృష్ణారావు, కర్ని రమణ, గోవింద పాపారావు, వంక రామారావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలిస్తేనే యువతకు భవిష్యత్తు

శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర -కోటబొమ్మాళి: తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసిన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే యువతకు భవిష్యత్తు ఉంటుందని శ్రీకాకుళం పార్టీమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం మండలం చిన్నతుంబయ్యపేట, నారాయణవలస, రేగులపాడు, కొప్పలపేట గ్రామాల్లో కుటమి నాయకులతో పర్యటించారు. ఈ సందర్భంగా కుటమి అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు గూర్చి వివరించారు. టీడీపీ తరుపున టెక్కలిలో బాబాయ్ అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంటు స్థానానికి నేను పోటీ చేస్తున్నామని మీరు సైకిల్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారీటితో గెలిపించాలని ఓటర్లుకు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కింజరాపు హరివరప్రసాద్, బోయిన రమేష్, పూజారిశైలజ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ గెలుపే లక్ష్యం : రెడ్డి శాంతి

విశాలాంధ్ర- హిరమండలం: వైసీపీ గెలిస్తేనే పేదలు ఆంధ్రప్రదేశ్ లో దర్జాగా బతుకుతారని జగన్ మోహన్ రెడ్డి తోనే ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అని పాతపట్నం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి అన్నారు. మండలం లోని శుక్రవారం మహాలక్ష్మి పురం పంచాయతీ నుండి సుమారుగా 200 కుటుంబాలు టిడిపి వీడి వైసీపీ పార్టీలో చేరారు. వీరికి రెడ్డి శాంతి వైసీపీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. రెడ్డి శ్రీను, ఎల్లంకి శ్రీను, గిరిజన నాయకుడు బొంతు నారాయణ, వార్డ్ నెంబర్ తూముల గజ్జమ్మ, మాజీ సర్పంచ్ సుండి ఎక్స్ పిఏసిస్ డైరెక్టర్ బొంతు నారాయణ కరణం గిరిబాబు, ఎర్లంకి మనోజ్, పడాల వెంకటరమణ కే మొగలింగం ఎర్లెంకి శ్రీను తదితరులు పార్టీ లో చేరారు. అలాగే సుబలయ ఆర్ అండ్ ఆర్ నుండి 12 కుటుంబాలు టిడిపి నుండి వైసీపీ లో చేరారు. ముఖ్య నాయకులు పతివాడ వెంకటరమణ, బాలగ వెంకట్ రమణ తదితరులు పార్టీ లో చేరారు. వీరికి వైసీపీ గెలుపే లక్ష్యం గా పని చేయాలని రెడ్డి శాంతి పిలుపు నిచ్చారు.

వైసీపీఅభ్యర్థి రెడ్డి శాంతి ఘనంగా బైక్ ర్యాలీ

హిరమండలం: వైసీపీ నాయకులు కార్యకర్తలతో శుక్రవారం మండలంలోని తంప గ్రామం నుంచి ధను పురం, కళ్ళట, ఆవలింగి, తుంగతంపర, గొట్ట, కొండ రాగోలు, గులు మూరు, సుభలయ, హిరమండలం మేజర్ పంచాయతీ గ్రామాల మీదుగా పాతపట్నం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి, ఆమె కుమారులు రెడ్డి శ్రావణ్ కుమార్, రెడ్డి ఓం శ్రీకృష్ణలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జై జగన్జై జగన్ అంటూ కేరింతలు జేజేలు మండల ప్రజలు ఘనంగా పలికారు. పాతపట్నం నియోజకవర్గం రెడ్డి శాంతి అడ్డా అని, శ్రీకాకుళం వైసీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, పాతపట్నం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి లను భారీ మెజారిటీ తో గెలిపించాలని పిలుపు నిచ్చారు. పాతపట్నం నియోజకవర్గం రెడ్డి శాంతి తోనే అభివృద్ధి చెందు తుందని, రాష్ట్ర అభివృద్ధి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ర్యాలీ లో మండల వైసీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, ఎల్ లక్ష్మి మన రావు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సచివాలయకన్వీనర్ లు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పండుటాకులకు పింఛను పాట్లు

విశాలాంధ్ర-పలాస : పండుటాకులకు పింఛను పాట్లు తప్పడం లేదు. బ్యాంకుల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి దాపురించింది. దూర ప్రాంతాల నుంచి పింఛన్లు తీసుకునేందుకు బ్యాంకులకు రావాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యానికి వృద్ధులు, వితంతువులు ఇబ్బందులు తప్పడం లేదు. పలాస, మెళియాపుట్టి, వజ్రపుకొత్తూరు తదితర మండలాల నుంచి రెండో రోజు వితంతువులు, వృద్ధులు పింఛన్లు కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ప్రస్తుతం పింఛన్లు పంపిణీ బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం వలన సుమారు 10 కిలోమీటర్లు దూర ప్రాంతం నుంచి పలాస స్టేట్‌బ్యాంక్‌కు వస్తున్నామని, ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బ్యాంకుల వద్దే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని పింఛనుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు ఎండ మరో వైపు ఆటోలకు, బస్సులకు కాపలాకాస్తూ పలాస స్టేట్‌బ్యాంకుకు వస్తున్నామని అన్నారు. అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల వృద్ధులకు ఇబ్బందులు తప్పడం లేదన్న వాదన జోరుగా వినిపిస్తుంది. అధికారుల చొరవ చూపి వచ్చే నెలలో రావాల్సిన పింఛను డబ్బులు నేరుగా పంపిణీ చేయాలని పింఛనుదారులు కోరుతున్నారు.

కణితి ఆదర్శ మూర్తి

విశాలాంధ్ర-పలాస: కీర్తి శేషులు మాజీ ఎం.పి డాక్టర్ కణితి విశ్వనాథం తన సొంత స్థలాన్ని విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వ ఐటిఐకు విరాళంగా ఇచ్చి ఆదర్శమూర్తిగా నిలిచారని పలాస డా.కణితీస్ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ పైల జవహర్ అన్నారు. శుక్రవారం డాక్టర్ కణితి విశ్వనాథం వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా పలాస ప్రభుత్వ ఐటిఐలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకుడుగా 32 ఏళ్లు నిరాంబడరంగా జీవించారని కొనియాడారు. లయన్స్ క్లబ్‌లో చేరి వివిధ పదవులు చేపట్టి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. తన సొంత నిధులతో వసతిగృహం నిర్మించి విద్యార్థులకు ఆశ్రమం కల్పించారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, జగదీశ్వరరావు, కిశోర్, దిలీప్, రమణయ్య, యోహన్, వాసు, చౌదరి, దామోదర్, రేవతి, కుమార్, మూర్తిలు పాల్గొన్నారు.

జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలతోపాటు శ్రీకాకుళం జిల్లాలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 5-18 సంవత్సరాలు లోపు వయస్సు గల బాలల నుండి కేంద్ర ప్రభుత్వ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ జాతీయ ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ్ బాల్ పురస్కారాలను ప్రదానం చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తోందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఏపి ఎస్సిపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం తెలిపారు. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం,విద్య,ధైర్య సాహసాలు, పర్యావరణం, క్రీడలు, కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మొదలైన వాటిలో రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరుస్తున్న భారత దేశానికి చెందిన ఆసక్తిగల బాలలు జూలై 31 వ తేదీలోపు ఈ వెబ్సైట్, (హెచ్‌టీటీపీఎస్:/అవార్డ్స్.జీవోవీ.ఇన్) ద్వారా దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా పంపించాలని సూచించారు,. కేంద్ర కమిటీ ద్వారా పరిశీలించి ఎంపిక కాబడ్డ బాలలకు న్యూ ఢిల్లీలో 2025 జనవరిలో దేశ రాష్ట్రపతి చే బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని,జ్ఞాపికను అందజేయనున్నారు. మన రాష్ట్రంలో ప్రతిభ గల ఆయా రంగాల బాలలను విశేషసంఖ్యలో వెన్నుతట్టి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వివిధ శాఖల ద్వారా వీటిపై అవగాహనా కార్యక్రమాలు, సమావేశాలు, సదస్సులు ఏర్పాటు చేసి ఉధృత ప్రచారం తో రాష్ట్ర బాలల ప్రతిభా పాటవాలు దేశంలో ఇనుమడింప చేసేలా చర్యలు చేపట్టేలా తాము ఆదేశాలిస్తున్నట్టు సీతారాం వెల్లడించారు.

ఉప్పెనగా సాగుతున్న టీడీపీ ప్రచారం

విశాలాంధ్ర-పొందూరు: ఆమదాలవలస నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థిగా కూన రవికుమార్ ఎన్నికల బరిలో గెలుపే లక్ష్యంగా పల్లె పల్లెల్లో ఎన్నికల ప్రచారభేరి మోగిస్తూ రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తున్నారు. పల్లె పల్లెల నుండి కదలి వచ్చిన పచ్చ దండు ఉప్పెనెలా ఉరకలైస్తూ సాగుతున్న ఎన్నికల ప్రచారం ఇంటింటా ఘనంగా నిర్వహిస్తున్నారు. మండలం రామదాసు పేట, ఖాజీపేట, అచ్చిపోలవలస గ్రామాల్లో అద్భుతమైన ప్రజాధరణ లభించింది. పార్లమెంటరీ, శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కింజరావు రామ్మోహన్ నాయుడు, కూన రవికుమార్‌లకు మీ పవిత్రమైన ఆశీర్వాదాన్ని అందజేసి సైకులు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వీరు కోరారు. కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ అధ్యక్షులుకూన సత్యారావు, జిల్లా తెలుగు యువత సంయుక్త కార్యదర్శిబలగ శంకర భాస్కరరావు,మండల టిడిపి ఉపాధ్యక్షులు బాడాన శేషగిరినాయుడు, జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి కొంచాడ చిన్నంనాయుడు, జామాన అప్పలనాయుడు, జిల్లా బిజెపి నేతలు బలివాడ సత్యనారాయణ, పేరూరు శ్రీనివాసరావు, సింహాచలంలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

కవియిత్రి దుమ్ము ఝాన్సీరాణికి ఘన నివాళ్లు



విశాలాంధ్ర-పలాస: మండలం చిన్ననీలావతి గ్రామంలో ఉద్దాన విద్యాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ఉద్దాన ప్రాంత కవిత్రి కీర్తిశేషులు దుమ్ము ఝాన్సీరాణి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఝాన్సీరాణి రచించిన అంతరంగ వేధన అనే పుస్తక పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యారంగం, సాహిత్య రంగంలో ఝాన్సీరాణి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పోటీ పరీక్షలు నిమిత్తం అవస రమైన పుస్తుకాలను ఉద్దానం విద్యాభివృద్ధి వేదిక గ్రంథాలయానికి దుమ్ము శంకరరావు అందజేశారు. కార్యక్రమంలో ఇసాకోటి జోగారావు, బి.చిన్నారావు, రాంబుద్ది గణపతి, తెప్పల క్రిష్ణమూర్తి, గుడియా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రతినిధిగా తామాడ ఢిల్లేశ్వర రావు నియామకం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: ఛత్తీస్ ఘడ్ అగ్ని కుల క్షత్రియ సమాజ్ సంస్థాపక అధ్యక్షుడు ,భిలాయి మత్స్యకార సామాజిక సంస్థ (ఎస్ టి సాధన సమితి) సీనియర్ ఉపాధ్యక్షుడు, ఆంధ్ర ఉత్కళ సంఘర్షణ సమితి ప్రధాన కార్యదర్శి, బి ఎస్ పి వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తామాడ ఢిల్లేశ్వర రావు ను భిలాయి స్టీల్ ప్లాంట్ కార్మికుల సమస్యల పట్ల యాజమాన్యం తో చర్చించేందుకై వైశాలి నగర్ ఎమ్మెల్యే రికేష్ సేన్ తన ప్రతినిధిగా నియామకం చేసారు. వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం గ్రామానికి చెందిన తామాడ ఢిల్లేశ్వర రావు భిలాయి స్టీల్ ప్లాంట్ లో ఉద్యోగం చేస్తూ ఐ.ఎన్. టి.యు.సి.(ఇంటక్) యూనియన్ లో ప్రతినిధి గా, వర్కింగ్ కమిటీ మెంబర్ గా, జాయింట్ సెక్రటరీగా, సెక్రటరీగా, సీనియర్ సెక్రటరీగా సుమారు ఇరవై సంవత్సరాలు కార్మికుల సంక్షేమం కోసం కృషి చేసారు అలాగే ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అగ్ని కుల క్షత్రియులను సంఘటితం చేసి సంస్థాపక అధ్యక్షుడిగా సుమారు పది సంవత్సరాల పాటు సామాజిక ఐక్యతకు పాటు పడ్డారు. ప్రస్తుతం బి ఎస్ పి వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నుంచి కార్మికుల సమస్యల పరిష్కారం నిమిత్తం యాజమాన్యంతో చర్చించుటకై ఎమ్మెల్యే శ్రీ రికేష్ సేన్ ప్రతినిధి గా నియామకం పట్ల భిలాయి తెలుగు సమాజ్ అధ్యక్షుడు బర్రి జోగారావు, మత్స్యకార సామాజిక సంస్థ ప్రధాన కార్యదర్శి యెరిపల్లి భాస్కరరావు కోశాధికారి కంబాల పాపారావు, సమన్వయ కర్త మొరిపల్లి బాబూరావు సీనియర్ ఉపాధ్యాక్షుడు టి రాజేందర్, పి మురారి , వడ్డీ అప్పారావు,మైలపల్లి ఈశ్వర రావు,ముత్తి కృష్ణ,వంక వెంకట రావు, బైపల్లి రామారావు, అగ్ని కుల క్షత్రియ సమాజ్ పూర్వ అధ్యక్షుడు తామాడ లక్ష్మణ మూర్తి, దున్న అప్పారావు,సాత్ర రామారావు,తెప్పల నారాయణలు హర్షం వ్యక్తం చేశారు.

జగన్ ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమపథకాలు

- టిడిపికి ఓటేస్తే జన్మభూమి కమిటీలదే అధికారం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి మళ్ళి ముఖ్యమంత్రి అయితేనే ఇప్పుడున్న సంక్షేమ పథకాలు అందుతాయని, అదే టిడిపికి ఓటేసి గెలిపిస్తే మళ్లి జన్మభూమికమిటీలకు అధికారం వస్తుందని మీకు ఏ సంక్షేమ పథకం కావాలన్నా మీరు మళ్ళి వారి ఇంటి చుట్టూ తిరగాల్సి వస్తుందని స్థానిక మండల పరిషత్ అద్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అద్యక్షుడు నూక సత్యరాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోగల కన్నేవలస, చుట్టుగుండం, ఊడికలపాడు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులుతో కలిసి ఇంటింటికి వెళ్ళి టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం పార్లమెంటు అభ్యార్థిగా పేరాడ తిలక్‌కు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారని వీరికి మీరంతా ఓట్లు వేసి అత్యంధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపి నాయకులు మీ ఇంటికి వచ్చి మాయమాటలు చెబితే మీరు నమ్మవద్దని ప్రజలకు వివరించారు. మాట ఇస్తే నిలబెట్టుకున్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అయితే, ఇచ్చిన మాట తప్పడంలో ప్రథమ స్థానంలో ఉన్న నాయకుడు చంద్రబాబు అని వారు ప్రజలకు వివరించారు. వస్తున్న ఎన్నికల్లో ప్రజలంతా వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అన్నెపు రామారావు, బొడ్డు అప్పన్న, సంపతిరావు హేమసుందరరాజు, గురువెళ్ళి కేశవరావు, ఎంపీటీసీలు పూజారి సత్యం, బగాది పేడాడ వెంకటరావు, బమ్మిడి గణపతి, కవిటి రామరాజు, కాళ్ళ సంజీవరావు, మెట్ట సింహాచలం, గురువెళ్ళి కేశవరావు, పూజారి సత్యం, బగాది దివాకర్, సింగుపురం వినోద్, నేతింటి అప్పలస్వామి, హనుమంతు గోవింద్, నాయకులు కాళ్ళ గణపతి, సింగూరు నారాయణ, హనుమంతు దాలయ్య, నేతింటి సింహాచలం, బల్లి కామరాజు, మెట్ట శాంతారావు, కెల్లి లచ్చన్న, పేడాడ దామోదర్, మెట్ట డిల్లేశ్వరరావు, హనుమంతు తేజ స్థానిక నాయకులు, సర్పంచ్లు, తదితర్లు పాల్గొన్నారు.

డా.సీదిరికి మరో అవకాశమివ్వండి...

విశాలాంధ్ర-పలాస: రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి, వైసీపీ పలాస అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజును మరో అవకాశమిచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయిక్రిష్ణ, మాజీ ఎంపిపి బత్తిన హేమేశ్వరరావులు కోరారు. శుక్రవారం మండలం అమలకుడియా గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని, ఒక్కసారి ప్రజలు గమనించి అప్పలరాజుకు గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో పలాస ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థిగా అప్పలరాజు, ఎం.పి వైసీపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌లను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎం.పి.టి.సి దంతం వైకుంతరావు, సర్పంచ్ ప్రతినిధి కొర్ల మురళీకృష్ణచౌదరి, నాగరాజు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ : మండలంలో బ్రాహ్మణ తర్లా, అమలకుడియా పంచాయతీ పూర్ణభద్ర గ్రామంలో వైసీపీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీకి మద్దతు తెలిపేందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం పూర్ణభద్ర గ్రామానికి చెందిన శంకరరావు, ధర్మారావులు వైసీపీలో చేరారు. కార్యక్రమంలో దంతం వైకుంతరావు, కర్ర గంగాధర్, పొట్నూరు తారకరామారావు, సీమ బాలరాజు, పదాల హరి, నాగరాజు, మురళీకృష్ణ, వెంకటరావులు పాల్గొన్నారు.

పనిచేసే ముఖ్యమంత్రిని మరోసారి పట్టం కడదాం

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేడాడ తిలక్ పిలుపు

విశాలాంధ్ర-కవిటి : పనిచేసే ముఖ్యమంత్రిని మరోసారి పట్టం కడదామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేడాడ తిలక్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని జగతి పంచాయతీ పరిధిలో గల గ్రామలలో ఇచ్చాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేడాడ తిలక్, ఎమ్మెల్సీ నర్తు రామారావు,మాజీ ఎమ్మెల్యేలు పిరియా సాయిరాజ్, నరేష్ కుమార్ అగర్వాల(లల్లు) తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలవరుస్తున్న సంక్షేమ పథకాలు, ఈ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో కరోనా సమయంలో కూడా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలను యథావిధిగా అమలు చేశారన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చి పేద ప్రజల జీవితాలకు భరోసా ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్ అన్నారు.అమ్మ ఒడి, చేయూత, వాహనమిత్ర, రుణమాఫీ వంటి దాదాపు 33 సంక్షేమ కార్యక్రమాలు ద్వారా పేద ప్రజల జీవన లబ్ధిదారులను ప్రమాణాలను పెంచేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి అవిశ్రాంతం శ్రమించారన్నారు.నిత్యం పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పరితపించే ఇటువంటి సీఎం మరోసారి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలు ఆనందం, సుఖ సంతోషాలతో జీవించగలరన్నారు. ఓట్ల కోసం తప్పుడు హామీలు ఇచ్చే ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, ఇచ్చాపురం పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్ర యాదవ్, సాయిరాజ్ కుమార్తె జాగృతి, శిరీష, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, కర్రీ గోపయ్య, స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాద్, ఎస్పీ నారాయణస్వామి, బర్రి ప్రకాష్, దూగాన భద్రాచలం, బి శ్రీరామ్ ప్రసాద్, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, ఎన్ని అశోక్, కాయ బీమసేన్, పూడి మౌర్య సారధి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులూ భారతీయ పౌరులే..!

- ఓటు వినియోగం రాజ్యాంగం కల్పించిన హక్కు
- పార్టీల అనుబంధ సంఘాలుగా ఉద్యోగ సంఘాలు
- వైసిపి యువ నాయకుడు తమ్మినేని చిరంజీవి నాగ్

విశాలాంధ్ర-ఆముదాలవలస: ఓటు అనేది ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క రికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని వైసిపి యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. ఆమదలవలస స్పీకర్ క్యాంప్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాదారు. కార్యనిర్వాహక శాఖకు చెందిన ఉద్యోగులు ఓటు హక్కు విని యోగించుకోవడంలో తమ అంతరాత్మ సాక్షిగా నడుచుకోవడం సర్వసాధారణం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు యొక్క లక్ష్యాలు హక్కులు, డిమాండ్లు సాధన కోసం ప్రభుత్వంతో ప్రధానంగా ప్రాతిని ధ్యం చేయటం, పోరాటం వంటివి ప్రధాన మార్గాలన్నారు. తమ న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం వలు రాజకీయ పార్టీలకు అనుబంధ సంఘాలుగా ఉద్యోగ సంఘాలు కొనసాగుతున్నాయ న్నారు. వీటికి నాయకత్వం వహించే నేతలు ఆయా రాజకీయ పార్టీల లక్ష్యా లకు ఆశయాలకు అనుగుణంగా అడుగు లు వేయటం సాధారణమన్నారు. ప్రస్తు తం సాధారణ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఏ ప్రభుత్వం అయితే, తమ న్యాయబద్ధమైన డిమాండ్లు నెరవేర్చిం దో, నెరవేర్చుతుందో అనే ఆలోచనతో ఆయా పార్టీలకు విన్నముకుగా నిలు స్తున్నారన్నారు. వైఎస్ఆర్సిపి అధికారం లోకి వచ్చిన గత నాలుగేళ్లలో అపరిష్కృ తంగా ఉన్న పలు ఉద్యోగుల సమస్యల ను పరిష్కరించిందన్నారు. ఈ నేపథ్యం లో పలు శాఖలకు చెందిన ఉద్యోగులు వైసీపీకి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు గా నిలుస్తున్నారన్నారు. ఇటువంటి వ్యక్తులను గుర్తించి, వారి వ్యక్తిగత వివరాలు సేకరించి వారిపై కక్ష సాధింపు చర్యలకు దిగటం ప్రతిపక్ష టిడిపి నేత కూన రవికుమార్ కు తగదని చిరంజీవి నాగ్ హితువు పలికారు. నాలుగున్నర దశాబ్దాల కాలం పైచిలుకు నియోజక వర్గంలో ప్రభుత్వ ఉద్యోగులపై తప్పు డు ఫిర్యాదులు వంటి చర్యలకు ఇప్పటి వరకు ఏ ఒక్క రాజకీయ నాయకులు పాల్పడలేదన్నారు. తమ్మినేని,బొడ్డేపల్లి వంశీయులు ఆముదాలవలస నియో జకవర్గానికి గుర్తింపు, గౌరవం తీసుకు వచ్చారన్నారు. అన్ని వర్గాల ప్రజానీకం యొక్క ఆదరాభిమానాలు చొరగున్నా రన్నారు. గత ఐదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న రవికుమార్ ప్రభుత్వ ఉద్యోగులను టార్గెట్ చేయటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. తమ్మి నేని కి, వైయస్సార్సీపీకి అండగా నిలిచే ప్రభుత్వ ఉద్యోగులను గ్రామాల వారీగా గుర్తించి వారిపై తప్పుడు ఫిర్యాదులు చేస్తూ, వేధింపులకు గురి చేయడం తగునా అని చిరంజీవి నాగ్ ప్రశ్నించా రు. ఇప్పటికైనా ఇటువంటి విపరీత ధోరణి మార్చుకోవాలని ఆయన సూచించారు.మే 3 నుండి 5వ తేదీ వరకు జరగనున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఉద్యోగి స్వచ్ఛందంగా పాల్గొని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని చిరంజీవి నాగ్ విజ్ఞప్తి చేశారు.ఉద్యోగులకు అండగా నిలుస్తూ, ఫ్రెండ్లీ ప్రభుత్వంగా జగన్మో హన్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ సర్కార్ నిలిచిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల న్యాయపద్ధమైన డిమాండ్లను నెరవేర్చన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కింద న్నారు. ప్రభుత్వ ఉద్యోగులంతా రాష్ట్ర ప్రభుత్వానికి, జగన్మోహన్ రెడ్డి నాయక త్వం పట్ల నమ్మకాన్ని కలిగి ఉన్నార న్నారు.